రాష్ట్రాన్ని సాధించిన మహానేత

- ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లిన కేసీఆర్
- బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు జనార్దన్

జెండాను ఎగురవేస్తున్న భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, అర్బన్ అధ్యక్షుడు జనార్దన్

కృష్ణకాలనీ, జూన్ 3 : చావునోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జనార్దన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్ పార్టీ జెండాను, భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటాణీ సిద్ధు, అర్బన్ అధ్యక్షుడు జనార్దన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్బన్ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించి అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి కేసీఆర్ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లారన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎంగా రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. కాంగ్రెస్ మోసాలను సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా వాసులే గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టంకట్టారన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగళపెల్లి తిరుపతి, బానోత్ రజితా జుమ్మలాల్, జక్కం రవికుమార్, నూనె రాజుపటేల్, నాగుల శిరిషా దేవేందర్‌రెడ్డి, పూల ధారమ్మ, ముంజంపెల్లి మురళీధర్, బద్ది సమ్మయ్య, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, మేకల రజితా మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు బీబీ చారి, బుర్ర రమేశ్, కవ్వంపెల్లి శేఖర్, మామిడి కుమార్, బండారి రవి, పోల వేణి అశోక్, మహ్మద్ కరీం, మాడ హరీశ్‌రెడ్డి, మచ్చ భద్రయ్య, ప్రవీణ్, లట్ట రాజ బాబు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమస్యలను సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్

ములుగురూరల్, జూన్ 3 : ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరించాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 13 మంది నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమావేశమైన కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల నీటి నిల్వల సామర్థ్యంపై నీటి పారుదల శాఖల అధికారులు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వర్షాలకు నిండే చెరువులు, కుంటలు, వాటికి కావాల్సిన మరమ్మత్తుల నివేదికలను తయారు చేయాలని సూచించారు. వైద్యాధికారులు మండల కొరత లేకుం డా చూసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఈడీఎం దేవేందర్, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్‌వో అప్పయ్య, సివిల్ సప్లై డీఎం రాంపతి, డీసీవో సర్దార్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రవి, డీఈవో పాణిని పాల్గొన్నారు.

క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా హ్యాండ్ బాల్ క్రీడలో శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం కలెక్టరేట్ ఆవరణలో అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మెమెంటోలతో సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో యువజన, క్రీడల ఇన్‌చార్జి అధికారి తుల రవి, ఎల్‌డీఎం రాజ్‌కుమార్, కోచ్ కుమార స్వామి, డీపీఆర్వో రఫిక్ పాల్గొన్నారు.

గాయపడిన బీట్ ఆఫీసర్ మృతి

గోవిందరావుపేట : పస్రా రేంజ్ పరిధిలోని కొత్తనాగారం ఈస్ట్ బీట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న బానోత్ దీప్‌లాల్ సోమవారం మధ్యాహ్నం ఓ ప్రైవేట్ దవాఖానలో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. గత నెల 11న విధి నిర్వహణలో భాగంగా దీప్‌లాల్ డ్యూటీకి బైక్‌పై వెళ్తుండగా, ప్రాజెక్టునగర్ సమీపంలో ఆటో వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ఆయనకు గాయాలయ్యాయి. దవాఖానలో చికిత్సపొందుతూ మృతి చెందాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, Smt. RAMA DEVI, W/o. LINGALA JAGAN REDDY (Old Name), My Name Changed as LINGALA RAMA DEVI (Updation Aadhar & DOB 20-05-1953), W/o. LINGALA JAGAN REDDY (New Name), (SURNAME OF HUSBAND ADDED), R/O, 2-8-263/1/9/B, Vijayapal Colony, Road Number-3, Waddepally, Hanumakonda Dist., T.S., -506370.

WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు
వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729

WANTED FEMALE TELECALLERS
★Urgent Requirement for ICICI, HDFC Bank Personal Loans Fresher Female Tele-Callers, Vacancies: 40, Sal+Inc. etc.., Job Location: HNK, Cont: 8886188690.
NTW-5697

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

పోక్సో కేసులో నిందితుడికి జైలు

కృష్ణకాలనీ, జూన్ 3 : భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో 2012లో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన పట్టణంలోని సుభాష్‌కాలనీకి చెందిన పల్లపు నితీన్‌కు జడ్జి ఏడాది జైలు శిక్షతో పాటు, రూ. 1000 జరిమానా విధించినట్లు డీఎస్పీ ఏ సంపత్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో సాక్షులను సకాలంలో ప్రవేశ పెట్టి నిందితుడికి శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్‌రావు, ప్రాసెస్ డ్యూటీ ఆఫీసర్ బొజ్జపెల్లి శంకర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కల్యాణి, కేసు విచారణ చేపట్టిన అప్పటి ఎస్సై అభినవ్‌ను డీఎస్పీతో పాటు సీఐ నరేశ్‌కుమార్ అభినందించారు.

అథ్లెటిక్స్ ఎంపికలు పూర్తి

ములుగురూరల్, జూన్ 3 : ములుగు జిల్లా అసోషియేషన్ ఆధ్వర్యంలో జాకారం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు పూర్తయ్యాయని కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. 100 మంది క్రీడాకారులు పాల్గొనగా బాలుర విభాగంలో 14 మంది , బాలికల విభాగంలో 16మంది ఎంపికయ్యారన్నారు. వీరు ఈ నెల 6,7వ తేదీల్లో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

బీమా యోజన చెక్కు అందజేత

ములుగురూరల్, జూన్ 3 : ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన చెక్కును సోమవారం ఎస్‌బీఐ బ్యాంకులో రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీమ్‌షేక్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అబ్బాపురానికి చెందిన సుంకర పద్మ ఇటీవల మృతి చెందగా ఆమె భర్త సుంకరి అశోక్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్‌హెచ్‌జీ) సభ్యుడు కాగా, ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల బీమా చెక్కు మంజూరి కాగా, బ్యాంకు అధికారులు అశోక్‌కు చెక్కును అందజేశారు. ఎల్‌డీఎం రాజ్‌కుమార్, బ్యాంకు మేనేజర్ జనార్దన్, పద్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ పేరును ఎవరూ చెరిపేయలేరు

- ముందు తరాలకు చరిత్ర అవసరం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళ లకు రక్షణ కరువు
- ములుగు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- తెలంగాణను చీకట్లోకి నెట్టి వేయాలని చూస్తే ఉద్యమమే
- బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు
- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

ములుగు, జూన్ 3 (నమస్తే తెలంగాణ) : ఆంధ్ర పాలనలో అవమానాలు, దగాకు గురైన తెలంగాణను మొక్కవోని దీక్షతో సకల జనులను ఏకం చేసి ఉద్యమానికి ఊపిరి పోసి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఢిల్లీ మెడలు వచ్చిన కేసీఆర్ అంటేనే తెలంగాణ అని, ఈ పేరును ఎవరూ చెరిపేయలేరని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీల కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించి జడ్పీ చైర్మన్, మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జిల్లా నుంచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మృతిచెందిన ఉద్యమకారులను స్మరించుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. మొదటి నుంచి పార్టీలో పని చేసిన నాయకులను సన్మానించారు. అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ 2001లో తాను విద్యార్థి దశలో ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమం మొదలైందన్నారు. పాఠశాలలు బంద్ చేయించి ఉద్యమం చేస్తుంటే ప్రత్యేక రాష్ట్రం కోసం తన వంతుగా ఉద్యమంలో పాల్గొన్నానన్నారు. కేసీఆర్ ఉద్యమ కెరటంగా అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి రాష్ట్రాన్ని సాధించారన్నారు. పదేళ్లపాటు సీఎంగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పించారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని, ఇందుకు ఇందుకు ఉదాహరణ తాడ్వాయి మండలంలో అంగన్‌వాడీ టీచర్ హత్యే అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఖరీదైన కార్లలో తిరుగుతూ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లు, ఖనిజ సంపదను దోచుకోవడం తప్ప సంక్షేమంపై వారికి ఆలోచన లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుక రవాణా అవుతున్న క్రమంలో కొన్ని పేపర్లలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురిత మయ్యాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో దొంగ లోడ్‌లతో లారీలు వెళ్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కొట్లాడడం బీఆర్ఎస్‌కు కొత్తకాదు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి

తెలంగాణ చరిత్రను చెరిపివేసి చీకట్లోకి నెట్టివేయాలని చూస్తే ఉద్యమించకతప్పదని, కొట్లాడం బీఆర్ఎస్‌కు కొత్త కాదని పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న క్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ సమీపంలో తాను 24 ఏళ్ల పాటు నివాసం ఉన్నానని, ఉద్యమం, బలిదానాలు తన కళ్ల ముందు ఇప్పటికీ చెరగని ముద్రగా మిగిలిపోయాయన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లు తెలంగాణ దేశంలోనే నంబర్ -1 స్థానంలో నిలిచిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన సంస్కరణలు, కేటాయించిన మంత్రిత్వ శాఖలు, మెగా ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, చేపట్టిన అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అవహేళన చేస్తూ ప్రజల గుండెల్లోంచి చెరిపేయాలని చూస్తున్నదన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్, సూడి శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, సునీల్‌కుమార్, కుడుముల లక్ష్మీనారాయణ, నర్సింహానాయక్, మండల కో ఆప్షన్ మెంబర్ యూనూస్, ఎంపీసీటీలు ప్రభాకర్, గొర్రె సమ్మయ్య, నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తుమ్మ మల్లారెడ్డి, పోరిక పోమానాయక్, పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, భూక్యా జంపయ్య, వెల్పూరి సత్యనారాయణరావు, సానికొమ్ము ఆదిరెడ్డి, గరిగె రఘు, ముడుతనపల్లి మోహన్, మాసిపెద్ది సత్యం, రామారావు, గజ్జి నగేశ్, కోగిల మహేశ్, అంకూస్, కాసీం పాల్గొన్నారు.

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

సీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

చిట్యాల, జూన్ 3 : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో మధుసూదన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి ప్రసవాల సంఖ్య పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వానకాలం సమీపిస్తున్న వేళ విష జ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం జనరల్ వార్డ్‌ను సందర్శించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యురాలు అఖిల, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

పాలిసెట్‌లో విద్యార్థుల ప్రతిభ

సాయి చరణ్

కృష్ణ చరిత్ర

గణపురం/భూపాలపల్లి రూరల్, జూన్ 3 : రాష్ట్రంలోని వివిధ పాలిటెక్నిక్‌లలో ప్రవేశాల కో సం నిర్వహించిన ప్రవేశ పరీక్ష (పాలిసెట్) ఫలితాలను సోమవారం విడుదల చేయగా, జయశంకర్ భూపాలపల్లి విద్యార్థు లు ఉత్తమ ప్రతిభ చూపారు. గణపురం మండలం నగరంపల్లికి చెందిన ఇడబోయిన సాయిచరణ్ 120 మార్కులకు 116 సాధించి రాష్ట్ర స్థాయిలో 58వ ర్యాంక్ పొందాడు. సాయిచరణ్‌ను శ్రీనారాయణ పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ ప్రవంతి అభినందించారు. భూపాలపల్లి పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన ముస్కుల కృష్ణచరిత్ర ఎంపీసీ విభాగంలో 226, బైపీసీ విభాగంలో 97వ (జిల్లా స్థాయిలో మొదటి) ర్యాంక్ సాధించింది.

ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్పీ

కృష్ణకాలనీ , జూన్ 3 : ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్‌లో ప్రజల నుం చి వచ్చిన 11 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత పోలీసు అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయా ఫిర్యాదుల పురోగతిని తనకు వెంటనే తెలపాలని సూచించారు.

మంగపేట పీఎస్ తనిఖీ చేసిన ఎస్పీ

మంగపేట : మంగపేట పోలీస్ స్టేషన్‌ను సోమవారం ములుగు ఎస్పీ శబరీష్ ఆకస్మింగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సై రవికుమార్, సిబ్బందికి పరిపాలనా పరమైన సూచనలు చేశారు. ఎఫ్ఐఆర్‌లు, కేసులకు సంబంధించిన నేర పరిశోధన ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బాధిత వ్యక్తులకు ఫిర్యాదు స్వీకరించినట్లు వెంటనే రశీదు ఇవ్వాలన్నారు. ఇసుక లారీలు హైవేలపై నిలుపకుండా చూడాలని, అక్రమంగా ఇసుక తరలిస్తే వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్నందున నిత్యం అప్రమత్తంగా ఉండి, చర్యలను చేపట్టాలని సూచించారు.

ప్రారంభమైన పది సప్లిమెంటరీ పరీక్షలు..

భూపాలపల్లి రూరల్, జూన్ 3 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని విద్యార్థుల కోసం భూపాలపల్లి పట్టణంలోని ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయగా తొలి రోజు 86 మందికి 72 మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి పరిశీలించినట్లు డీఈవో పేర్కొన్నారు.

18 రౌండ్లలో భూపాలపల్లి సెగ్మెంట్ కౌంటింగ్

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల అధికారి ప్రావీణ్య

భూపాలపల్లి రూరల్, జూన్ 3 : భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం 18 రౌండ్లలో పూర్తిచేయనున్నట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డులో జరగనున్న భూపాలపల్లి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లెక్కింపు ప్రక్రియకు మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో తుది ర్యాండమైజేషన్ నిర్వహించామని చెప్పారు. భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించి 18 టేబు ల్స్ ఏర్పాటు చేశామని, కౌంటింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు జారీ చేశామన్నారు. ఎన్నికల ఫలితాలు అప్‌లోడ్ చేసేందుకు ఎన్‌కోర్, ఐటీ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, విధులు కేటాయించిన సిబ్బంది మంగళవారం ఉదయం లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని ప్రావీణ్య సూచించారు. ఆమె వెంట భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, సిబ్బంది మేనేజ్‌మెంట్ అధికారులు సామ్యూల్, అవినాష్, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న హరిశ్‌రెడ్డి

ఘనంగా గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలు

కృష్ణకాలనీ, జూన్ 3 : బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలను పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ యాదవ్, కౌన్సిలర్లు మంగళపెల్లి తిరుపతి, బానోత్ రజితా జుమ్మలాల్, జక్కం రవికుమార్, నూనె రాజు పటేల్, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, పూల ధారమ్మ, ముంజంపెల్లి మురళీధర్, బద్ది సమ్మయ్య, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, మేకల రజితా మల్లేశ్, టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, నాయకులు బీబీ చారి, రమేశ్, శేఖర్, మామిడి కుమార్, బండారి రవి, పోలవేణి అశోక్, మహ్మద్ కరీం, మాడ హరీశ్‌రెడ్డి, మచ్చ భద్రయ్య, ప్రవీణ్, లట్ట రాజబాబు, పూసల యుగేంద్రాచారి, మహేందర్, భాస్కర్, రాజ్ కుమార్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

కృష్ణకాలనీ, జూన్ 3 : భూపాలపల్లి పట్టణంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిలో రోగుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బందిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు మాదాసి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో 100 పడకల ఆస్పత్రి నిర్మించిందని, వైద్యం కోసం వస్తున్న పేద ప్రజలను డబ్బుల కోసం సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆస్పత్రి ముందు ఆందోళన చేస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు.

వాహనం ఢీ కొని కూలిన పీవో నివాస ప్రహరీ

ఏటూరునాగారం, జూన్ 3 : ఐటీడీఏ పీవో నివాసం చుట్టూ ఉన్న ప్రహరీని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో కొంత కూలి పో యింది. గోడపై ఉన్న సోలార్ ఫెన్సింగ్‌కు రెండు పోల్స్ అస్తవ్యస్తమయ్యాయి. పీవో నివాస సమీపంలో ఉన్న మూల మలుపు రహదారి ప్రమాదరకంగా ఉంటుంది. ఎదురుగా వాహనం వచ్చినప్పుడు మలు పు వద్ద క్రాస్ చేసి ముందుకు వెళ్లే క్రమంలో గోడకు వాహనం తగిలినట్లు తెలుస్తోంది. గతంలో కూడా గోడ కూలిన సంఘటన జరిగింది.

మూలమలుపు వద్ద కూలిన గోడ

పెట్రోల్ బంకుల్లో తనిఖీలు

మంగపేట, జూన్ 3 : మండలంలోని కమలాపురం శివారు పెట్రోల్ బంకుల్లో సోమవారం సాయంత్రం తూనికలు, కొలతల విభాగం జిల్లా అధికారి శ్రీలత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్, డీజిల్ కొలతల ప్రకారం వినియోగదారులకు అందుతున్నాయా లేదా అని శాంపిల్ తీసి పరీక్షించారు. అనంతరం స్టాంప్ వెరిఫికేషన్ చేశారు. ఏడాదికోసారి తనిఖీల ప్రక్రియ ఉంటుందని ఆమె తెలిపారు. వినియోగదారులకు బంకుల్లో పెట్రోల్ డీజిల్ కొలతల ప్రకారం అమ్మకాలు జరుగక పోయినా, ఇతర వ్యాపారాల వద్ద కూడా తూనికలకు సంబంధించి అవకతవకలుంటే తమ దృష్టికి తీసుకురావొచ్చన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తాడ్వాయి, జూన్ 3 : మండలంలోని దామరవాయి గ్రామానికి చెందిన కృష్ణ ఇల్లు ఇటీవల కురిసిన వర్షానికి కూలి పోగా, మంగపేటకు చెందిన జ్వాల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. సోమవారం బాధిత కుటుంబానికి 25కిలోల బియ్యంతో పాటు రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించింది. ట్రస్ట్ చైర్మన్ నరేశ్, సభ్యులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ములుగు ఎస్పీ శబరీష్

ములుగురూరల్, జూన్ 3 : నూతన నేర చట్టాలపై పోలీస్ అధికారులు అవగాహన పెంచుకోవాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పోలీస్ అధికారులకు ఐపీసీ, సీఆర్‌పీ, ఐఈఏ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించగా ఎస్పీ పాల్గొని మాట్లాడారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను కాలానికి అనుగుణంగా మార్పులు చేసి చట్ట సవరణ చేశారని, వాటిపై పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ వీడియో ఎవిడెన్స్‌కు రానున్న రోజుల్లో అధిక ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. జూలై 1 నుంచి నూతన నేర చట్టాలు అమల్లోకి రానున్నందున ఈ అవగాహన సదస్సు నిర్వహించినట్లు చెప్పారు. డీఎస్పీలు రాములు, రవీందర్, సీఐలు రంజిత్‌కుమార్, శంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్, రామకృష్ణ, కమలాకర్, మస్తాన్ పాల్గొన్నారు.

ములుగురూరల్: మాట్లాడుతున్న ఎస్పీ

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

టేకుమట్ల, జూన్ 3 : రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఎస్సై ప్రసాద్, మం డల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఫెర్టిలైజర్ షాపు యజమానులు, డీలర్లను హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపులను సోమవారం వారు తనిఖీ చేశారు. ఆగ్రోస్‌లో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు పాసు పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలతో టేకుమట్ల రైతు వేదికలో టోకెన్ తీసుకొని విత్తనాలు పొందాలని ఏవో తె